# Sakshi

## Festivities in Janawada

**Date: 04/01/2014 | Edition: Hyderabad | Page: 11 | Source: Bureau | Clip size (cm): W: 15 H: 12**

**Clip: 1 of 1**

# పులకించిన జనవాడ

**కమ్యూనిటీ వాటర్ సిస్టం ప్రారంభోత్సవానికి తరలివచ్చిన తారలు, ప్రముఖులు**



సాక్షి, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి, న్యూస్‌లైన్: హాలీవుడ్ నటులు.. బాలీవుడ్ తారలు.. రాజకీయ ప్రముఖులు.. అమెరికా అత్యున్నత అధికారులు.. వీరంతా ఒకేసారి తరలిరావడంతో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని జనవాడ గ్రామం పులకించింది. గ్రామంలో వాటర్ హెల్త్ ఇంటర్నేషనల్(డబ్ల్యూహెచ్‌ఐ), జలధార సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ వాటర్ సిస్టం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ, భారత్‌లోని అమెరికా రాయబారి నాన్సీ పావెల్, బాలీవుడ్, హాలీవుడ్ తారలు దియామీర్జా, జాకీష్రాఫ్, గుల్షన్, లీసా జోయ్‌నర్, ప్లేరైట్ గ్రెచెన్ క్రైయర్‌తోపాటు పలువురు విదేశీ ప్రముఖులు తరలివచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రముఖుల బృందం జనవాడకు చేరుకుంది. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, గ్రామసర్పంచ్ వసంతలక్ష్మి తదితరులు మంగళవాయిద్యాలతో వారికి స్వాగతం పలికారు. తారల్ని చూసేందుకు గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు.



